సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఆర్ఎస్‌పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్‌పీ ప్రవీణ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా శ్రేణులు పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేటలో అన్ని వార్డుల ముఖ్యులతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని.. వాటిని అమలు చేయలేక ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిసొచ్చాయని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సర్కారు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. బహుజన మేధావి, విద్యావంతుడైన ఆర్ఎస్‌పీని గెలిపించడానికి సిద్ధం కావాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ దాడులు, అక్రమ కేసులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. క్యాండర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మైనార్టీ నాయకులు అమీనుద్దీన్, మొయిద్, కౌన్సిలర్లు రమేశ్‌రావు, అంతటి శ్రీను, గడ్డం రమేశ్, మన్నూపటేల్, నిర్మలాబాలరాజు, సోమ్లానాయక్, ఖాజా కుతుబుద్దీన్, నాయకులు హుస్సేన్, పెంటయ్య, శ్రీరాములు, వెంకటయ్య, తిరుపతయ్య, రాకేశ్, లింగం, శ్రీనివాసులు, ఆకుల శ్రీను, సుధాకర్, రమేశ్, నర్సింహ, శ్రీమన్ పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బయ్య జయంతి

సుబ్బయ్యకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ

బిజినేపల్లి, ఏప్రిల్ 23: పాలెంలో గ్రామ నిర్మాతలైనటువంటి తోటపల్లి సుబ్రమణ్య శర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం పీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చిన్నటి గ్రామంగా ఉన్న ఊరును పెద్దపాటిగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ లావణ్య, హెచ్ఎం దయానందరావు, రామయ్య, గోపాల్, గోపాల స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై దృష్టి సారించాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 23 : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కల్వకుర్తి రిటర్నింగ్ అధికారి శ్రీను సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో 27మంది సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో టెంట్, తాగునీరు, విద్యుత్, నీడ, దివ్యాంగులకు, వృద్ధులకు వీల్‌చైర్, వైద్యసిబ్బందిని ఏర్పాటు చేసి మౌలిక వసతులను సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల మే8 వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను బూత్‌లెవల్ అధికారుల ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

నీటిఎద్దడికి ముందస్తు చర్యలు చేపట్టాలి

ఊర్కొండ, ఏప్రిల్ 23 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ నాగమణి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో వచ్చే రెండు నెలలు తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామిలో పనిచేసేకూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేసవిశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 23 : క్రీడల్లో మరింతగా ప్రతిభ కనబరిచి ఆడేవిధంగా శిక్షకులు ఇచ్చే వేసవి శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్టేడియం గ్రౌండ్స్‌లో కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు క్రికెట్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి అంటేనే క్రీడలకు, క్రీడాకారులకు ప్రసిద్ధి అన్నారు. వేసవిలో ఒకనెల పాటు నిర్వహించే క్రికెట్‌టోర్నీని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్‌కోచ్ గోపాలకృష్ణ, రిటైర్డు పీఆర్‌టీయూ కార్యదర్శి సత్యనారాయణ కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు చిన్నారులు తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ టీవీ చానల్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతుండగా ఆసక్తిగా చూస్తున్న ప్రజలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.

NT-311831-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కౌంటింగ్ కేంద్రం పరిశీలన

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 : నాగర్‌కర్నూల్‌లోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో గల నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్, అదనపు కలెక్టర్లతో కలిసి నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డు ఆవరణతోపాటు, స్ట్రాంగ్ రూమ్ హాల్‌ను నిశితంగా పరిశీలించారు. ఈవీఎం స్ట్రాంగ్‌రూం ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారని తెలుసుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాలకు కౌంటింగ్ సెంటర్ సంబంధించి కేంద్రంగా ఏర్పాటు చేస్తామని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల నుంచి వచ్చే పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్ర పరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం బారికేడింగ్, కౌంటింగ్‌కు వచ్చే సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వాహనాలు నిలుపుటకు పార్కింగ్‌స్థలం, ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈవీఎం, వీవీప్యాట్ల భద్ర పరిచే స్ట్రాంగ్‌రూమ్, అక్కడినుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్‌మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టి లో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్లు, సంచిత్‌గంగ్వార్, నగేశ్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారులు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

అచ్చంపేట ఆర్టీసీ డిపోఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

కొల్లాపూర్, ఏప్రిల్ 23 : టీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మంగళవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో మార్నింగ్ హవర్స్‌లో కార్మికులు ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్స్‌డేను పాటించారు. ఆర్టీసీ కార్మికులకు ఆర్‌పీఎస్ 2013కు సంబంధించి ఇచ్చిన బాండు డబ్బులు రూ.281కోట్లు విడుదల చేస్తున్నామని, ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన స్వయంగా సీఎం బహిరంగ వేదికపై ప్రకటించి మూడు నెలలు గడిచినా ఇంత వరకు ఆర్టీసీ కార్మికుల బాండు డబ్బులు చెల్లించకపోవడంపై ఆ సంఘం నాయకుడు శివవర్మ నిరసన వ్యక్తం చేశారు. ఆరోపీఎస్ 2017కు సంబంధించిన ఎరియార్స్ లెక్కలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు , కార్మికులు, ఉద్యోగులు, కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చండి

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 23 : ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం (ఎస్‌డబ్ల్యూఎఫ్) సీఐటీయూ అనుబంధంగా కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిమాండ్స్‌డే సందర్భంగా డిపోఎదుట కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, డిపో కార్యదర్శి గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు పెంపునకు ప్రతిపాదనలు

వంగూరు, ఏప్రిల్ 23 : ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరం వున్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యం లో వారికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎన్నికలకమిషన్ సూచించింది. దీంతో కొత్తగా మరో15 గ్రామాలు, తండాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారు లు ప్రతిపాదనలు పంపిన ట్లు డీటీ వెంకటరమణ మంగళవారం తెలిపారు. మండలంలో ఇప్పటికే 36పోలింగ్ కేంద్రాలు వుండగా కొత్తగా 15 కేంద్రాలకు అధికారులు ప్రతిపాదనలు పంపడంతో మొత్తం 51కేంద్రాలు కానున్నాయి.

ఘనంగా రథోత్సవం

లింగాల, ఏప్రిల్ 23 : ఎంతోప్రశస్థి గల కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారు జామున రథోత్సవం వైభోవంగా జరిగింది. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి విమాన రథోత్సవాన్ని ప్రారంభించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, సభ్యులు ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 : నాగర్‌కర్నూల్ పట్టణంలో సోమవారం ప్రమాదవశాత్తు ఫుట్‌పాత్‌డబ్బాలు అగ్నికి అహుతికాగా బాధిత కుటుంబ సభ్యుల ను మంగళవారం పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఎ మ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ భరత్‌ప్రసా ద్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రాజేశ్ రెడ్డి బాధిత కుటుంబ స భ్యులకు అదేరాత్రి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం చేశారు.

పూజల్లో మాజీ ఎమ్మెల్యే

బిజినేపల్లి, ఏప్రిల్ 23 : మండలంలోని గౌరారం తండాలో కొత్తగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి

ఊర్కొండపేటలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలో అన్ని నియోజకవర్గం, మండలంలో హనుమ జయంతి ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి, కైలాసంగుట్ట పడమటి ఆంజనేయస్వామి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పూజలు చేశారు. ఊర్కొండపేటలో పబ్బతి ఆంజనేయస్వామి ఆలయానికి శోభయాత్ర కొనసాగింది. కొల్లాపూర్‌లో వరిదేలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పెంట్లవెల్లిలో అభయాంజనేయస్వామి పూజలు చేశారు. కాగా పదర మండలంలోని మద్దిమడుగు ఆంజనేయ స్వామి జయంతిని హోమంపూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. సోమవారం రాత్రి అంజన్నకు గరుడవాహన సేవ నిర్వహించి, సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. తిమ్మాజిపేటలో హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

చికిత్స పొందుతూ బాలింత మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటున్న బంధువులు
- బాధ్యులపై చర్య తీసుకోవాలి

మృతి చెందిన బాలింత కల్పన

చారకొండ, ఏప్రిల్ 23 : చికిత్స పొందుతూ బాలింత మృతి చెందిన ఘటన మండలంలోని జూపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం జూపల్లికి చెందిన దాసర్ల కల్పన(27) ప్రసవం కోసం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడఆమెకు వైద్యులు ఆపరేషన్ చేయగా ఆడబిడ్డను జన్మనించింది. వారంరోజులుగా అక్కడే వైద్యం చేసిన తర్వాత ఆమె తీవ్రఅనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు రెఫర్‌చేశారు. 20 రోజులుగా చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందింది. కల్వకుర్తిలో వైద్యుల నిర్లక్ష్యంతోనే తన భార్య మృతి చెందిందని భర్త వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి కల్వకుర్తి బీజేపీ తాలూకా ఇన్‌ఛార్జి శేఖర్‌రెడ్డి పరామర్శించి రూ.6వేలు ఆర్థికసాయం అందజేశారు. మృతురాలికి భర్తతో పాటు ఏడాది కుతూరు, పసిపాప ఉంది. పసిపాపను జన్మనించ్చిన తల్లి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రోధనలు మిన్నంటాయి.

'సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి'

మాట్లాడుతున్న ఎల్లేని లక్ష్మణ్‌రావు

కొల్లాపూర్, ఏప్రిల్ 23 : ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు, వారి తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని నాగర్‌కర్నూల్ బాలల సంక్షేమ సమితి జిల్లా చైర్మన్ ఎల్లేని లక్ష్మణ్‌రావు అన్నారు. శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని నార్లాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు మంగళవారం సైబర్ నేరాలపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఫోన్ ద్వారా బ్యాంకు వివరాలు అడిగితే ఇవ్వకూడదన్నారు. ఆన్‌లైన్ ద్వారా పిల్లలపై లైంగిక దోపిడి జరుగుతున్నదని, దాన్ని అరికట్టడానికి తల్లిదండ్రులు పిల్లలు వాడే యాప్ పైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930కు, పిల్లలకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100, 181, 112 కు సమాచారం ఇస్తే వారు తీసుకునే చర్యలను గురించి లక్ష్మణ్‌రావు వివరించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య, గ్రామ పెద్దలు రామన్‌గౌడ్, వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశానికి తరలిన నాయకులు

ఊర్కొండ, ఏప్రిల్ 23 : మిడ్జిల్ నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల గులాబీ నేతలు మంగళవారం తరలివెళ్లారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి మన్నెశ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. తరలివెళ్లిన వారిలో రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ గోపాల్‌గుప్తా ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు.

ఆర్ఎస్‌పీని గెలిపించాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 23 : పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పనులపై ప్రజలకు తెలియజేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన పనులే నేటికీ ఉన్నాయని, వాటిపై ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కార్యక్రమం ఉంటుందని, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 23 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణులకు, బాలింతలకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అరుణ కోరారు. మంగళవారం పట్టణంలోని విద్యానగర్-2, జేపీనగర్, భగత్‌సింగ్ తండాల్లో అంగన్‌వాడీ వార్షికోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తలులు ఉన్నారు.

54/ఏ భూమికి డిజిటల్ సర్వే

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : కల్వకుర్తి మున్సిపాలిటీ పక్కనున్న 54/ఏ సర్వే నెంబర్ భూమిని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ సర్వే నిర్వహించారు. సదరు సర్వే నెంబర్‌లో 1400 గజాల మున్సిపాలిటీకి చెందిన భూమి అన్యాక్రాంతం అయిందనే ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించి 54/ఏ సర్వే నెంబర్‌లో ఉన్న భూమికి హద్దులు నిర్ణయించారు. మున్సిపాలిటీకి చెందిన భూమిని పూర్తిస్థాయిలో గుర్తించేందుకు వీలుగా సదరు సర్వేనెంబర్ భూమిలో ఉన్న హక్కుదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా ఏకాంతసేవ

చారకొండ, ఏప్రిల్ 23 : రెండో అపరభద్రాదిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి అభిషేకం, అర్చనలు, ఏకాంత సేవ, ద్వాదశ ఆరాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఈవో రఘు, మేనేజర్ నిరంజన్, అర్చకులు పాల్గొన్నారు.

సకాలంలో కూలి డబ్బులు ఇవ్వాలి

వెల్దండ, ఏప్రిల్ 23 : ఉపాధిహామిలో పనిచేసే కూలీలకు సకాలంలో కూలి డబ్బులు ఇవ్వాలని బీజేపీ తాలూకా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం పలుగ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్యయాదవ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపాలను అధిగమించాలి

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 23 : చిన్నారుల్లో పౌష్టికాహార లోపాలను అధిగమించాలని అచ్చంపేట ప్రాజెక్టు సీడీపీవో దమయంతి అన్నారు. మంగళవారం మండలంలోని హాజీపూర్ సెక్టార్‌లోని హాజీపూర్ 1, 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేంద్ర పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

తిమ్మాజిపేట, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు డ్రోన్ ద్వారా పురుగుల మందులు, రసాయన ఎరువుల పిచికారీపై అవగాహన కల్పించారు. ఈ సమావేశం పాల్గొన్న మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ మాట్లాడుతూ వర్షకాలంలో డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం రైతులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో శివరాజ్ పాల్గొన్నారు.

ప్రగతి నివేదిక కార్డులు అందజేత

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 23: మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించిన ప్రగతి నివేదిక కార్డులను అందజేశారు. మండలంలోని సింగారంలో ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం రమణయ్య, ఉపాధ్యాయులు గోపాల్‌నాయక్, నరేశ్‌లు విద్యార్థులకు నివేదికలను అందజేశారు.

లింగాలలో..

లింగాల, ఏప్రిల్ 23 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సెలువుల్లో ఇంటి వద్ద చదువుకోవాలని పుస్తకాలను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వెంకట్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : ప్రపంచ పుస్తక పఠన దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లికల్ జెడ్పీ పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం

కొల్లాపూర్, ఏప్రిల్ 23 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ ఆంగ్ల భాషాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భావ వ్యక్తికరణకు, భాష ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ మానిక, అధ్యాపకులు వెంకటయ్య, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

తిమ్మాజిపేట, ఏప్రిల్ 23 : మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిమ్మాజిపేట మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం మేరకు తిమ్మాజిపేట మండలం బాజీపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్యగౌడ్(45) భార్య వ్యవహారశైలి నచ్చక మనస్తాపనికి గురై సోమవారం ఆయన పశువుల కొట్టంలో ఊరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి సోదరుడు నిరంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. బ